ఉత్తమ శాస్త్రవేత్తల జాబితాలో వైవీయూ ఆచార్యులు

వైవీయూ (కడప), న్యూస్‌టుడే: యోగి వేమన విశ్వవిద్యాలయానికి చెందిన ముగ్గురు ఆచార్యులు అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటారు. స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ఎల్సీవియర్ రూపొందిన ప్రపంచ ప్రముఖ సైంటిస్టుల జాబితా-2024లో వీరు మొదటి రెండు శాతం మందిలో నిలిచారు. పరిశోధనలో శ్రేష్ఠత, సహకార ఆధారంగా ఈ జాబితా రూపొందించారు. మొదటి కేటగిరీలో సైన్స్‌లో సైంటిస్టుగా ప్రవేశించినప్పటి నుంచి ఇప్పటివరకు వారు చేసిన పరిశోధనలు, రెండో కేటగిరీలో ప్రస్తుత సంవత్సరం (సింగిల్ ఇయర్) పరిశోధనలను తీసుకొని జాబితా తయారు చేశారు.

ఎంవీ.శంకర్ వెంకటేశ్వర్లు వీరాంజనేయరెడ్డి

- రెండు విభాగాల్లోనూ వైవీయూ మెటీరియల్స్ సైన్స్ అండ్ నానోటెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎంవీ శంకర్ వరుసగా నాలుగేళ్లుగా ఈ గుర్తింపు అందుకోవడం ఆయన పరిశోధన పటిమకు తార్కాణం. ఈయన మెటీరియల్ అండ్ ఎనర్జీ విభాగంలో రాసిన పరిశోధన పత్రాలు నాణ్యమైనవిగా గుర్తింపారు.
- మైక్రోబయాలజీ ప్రొఫెసర్ డాక్టర్ ఎల్.వీరాంజనేయరెడ్డి బయోటెక్నాలజీ, జన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో రాసిన పరిశోధన పత్రాలు ఆత్యంత నాణ్యమైనవిగా గుర్తింపి ఈ ఏడాది జాబితాలో చోటు కల్పించారు.
- రసాయన శాస్త్రం ఆర్గానిక్ కెమిస్ట్రీలో రాసిన పరిశోధన పత్రాలు సైటేషన్స్, హెచ్ ఇండెక్స్‌ను ప్రామాణికంగా తీసుకుని మొదటిసారిగా ఇందులో స్థానం దక్కించుకున్నారు.

వలువురి అభినందన : పరిశోధకుల జాబితాలో చోటు దక్కిన ఆచార్యులను వైవీయూ బాధ్య ఉపకులపతి కె.కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ఎస్.రమనాథరెడ్డి, ఉప ప్రధానాచార్యులు పి.పద్మ, పలువురు అధ్యాపకులు అభినందించారు. వైవీయూ పరిశోధనా ప్రావీణ్యాన్ని పెంపొందించడానికి, యువ అధ్యాపకులను ప్రేరణగా నిలవడానికి ఈ గుర్తింపు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

వంకలో పడి బాలిక మృతి

చాపాడు, న్యూస్‌టుడే : చాపాడు మండలం పల్లవోలుకు చెందిన **చిన్ని** (10) అనే బాలిక ప్రమాదవశాత్తు వంకలోపడి మృతి చెందింది. మంగళవారం సాయంత్రం పశువులను మేపేందుకు స్థానికులు సమీప పొలాలోకి వెళ్లారు. చిన్ని గేదెలను మళ్లించేందుకు వంక దగ్గరకు వెళ్లగా, ప్రమాదవశాత్తు వంకలో పడినట్లు గ్రామస్థులు తెలిపారు. బాలికను గుర్తించి చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

సింహాద్రిపురం, న్యూస్‌టుడే: మద్యానికి బానిసై అనారోగ్యం పాలైన పైడిపాలెం గ్రామానికి చెందిన **మిడుతూరి కుమ్మయ్య** (38) విషం తాగి ఆత్మహత్య చేసుకున్నారని ఎస్ఐ తులసీనాగప్రసాద్ మంగళవారం రాత్రి తెలిపారు. గ్రామానికి చెందిన ఆయన దినసరి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కొంతకాలంగా మద్యానికి బానిసవడంతో అనారోగ్యానికి గురయ్యారు. దీంతో మనస్తాపానికి గురై ఇంటిపట్టనే విషం తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా... అక్కడ చికిత్సకు పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య వీరాంబి, ఒక కుమార్తె ఉద్దరు కుమారులున్నారు. మృతుడి తండ్రి ఖాసీ ఫీర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఉరేసుకుని బేల్దారి బలవన్మరణం

కలసపాడు, న్యూస్‌టుడే : మండలంలోని దూలంవారిపల్లెకు చెందిన మీసాల ఆంకయ్య (36) అనే బేల్దారి బుధవారం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. దూలంవారిపల్లెకు చెందిన మీసాల అంకయ్యకు ప్రకాశం జిల్లా కొమ్మర్లోలు మండలం బాదినేనిపల్లెకు చెందిన నారాయణమ్మతో 14 ఏళ్ల కిందట వివాహమైందన్నారు. ఇటీవల భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. రాజంపేటలో బేల్దారి పనిచేస్తున్న ఆంకయ్య మూడురోజుల కిందట దూలంవారిపల్లెకు వచ్చారు. మంగళవారం రాత్రి భార్యభర్తలు గొడవపడటంతో అంకయ్య ఇంట్లోకి వెళ్లి నిద్రపోయారు. ఉదయం ఎంతసేపటికీ బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు చూడగా అప్పటికే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

సీఆర్పీలకు భరోసా కల్పించాలి

కడప విద్య, న్యూస్‌టుడే: పాఠశాల సముదాయాల పునర్వ్యవస్థీకరణలో రద్దయిన సముదాయాల ఆనుబంధ సీఆర్పీలకు భరోసా కల్పించాలని ఏపీటీఎఫ్ ఆమరావతి రాష్ట్ర ఆధ్యక్షులు సెట్టెకూరి ప్రసాద్ ఒక ప్రకటనలో విద్యాశాఖను కోరారు. మాళ్ళ మండలాల్లోనే విధులు కొనసాగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. సీఆర్ఎంలుగా పేరు మారుస్తూ మండల విద్య కార్యాలయాలకు సీఆర్పీలను ఆనుబంధం చేస్తూ వెలువడిన ప్రభుత్వ ఉత్తర్వు 65కు అనుసరణ ఉత్తర్వులిచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

విక్రయ కేంద్రం... సౌకర్యాలు శూన్యం

పట్టుగూళ్ల విక్రయ కేంద్రం ఆవరణలో పేరుకుపోయిన చెత్త

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : విరిగిన పంకా రెక్కలు... తలకిందులుగా వేలాడుతున్న ట్యూబ్‌లైట్లు... తుప్పుపట్టిన జల్లెడలు... చెత్తాచెదారాలతో నిండిన ఆవరణం... ఇది పారిశ్రామిక వారలోని పట్టుగూళ్ల విక్రయకేంద్రం దుస్థితి. ఒకవుడు రైతులతో కిటకిటలాడిన ఈ కేంద్రం నేడు పూర్తిగా నిరాదరణకు గురైంది. పట్టుగూళ్లను తీసుకొచ్చే రైతులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మైళ్లదూరం నుంచి వచ్చిన రైతు నేడు తీరిందుకు కూడా ఇక్కడ సౌకర్యం లేదు. గత వైకాపా సర్కారు నిర్లక్ష్యంతో నిర్వీర్యగా మారిన మదనపల్లె పట్టుగూళ్ల విక్రయ కేంద్రం దుస్థితి ఇది.

★ మదనపల్లె పట్టుగూళ్ల మార్కెట్ ఒకవుడు రాయలసీమలోనే హిందూపురం తర్వాత పెద్దది. రోజుకు 4 వేల నుంచి 5 వేల బస్తాల పట్టుగూళ్లను రైతులు విక్రయ కేంద్రానికి తీసుకొచ్చేవారు. అప్పట్లో రైతులు గూళ్లను కిందపేసి గ్రేడింగ్ చేసుకోవడానికి స్థలం కూడా దొరికేది కాదు. స్థలం కోసం రైతుల మధ్య గొడవలు జరిగాయి. ఇలాంటి విక్రయ కేంద్రం నేడు దోసోపోయింది. రోజులు గడిచేకొద్దీ ఇక్కడ నిర్వహణ గాలికి వదలేశారు. విక్రయ కేంద్రంలో ఏర్పాటు చేసిన పంకాలు రెక్కలు విరిగిపోయాయి. కనీసం వాటిని మరమ్మతు చేయించలేదు. రైతులు గూళ్లు పోసేందుకు ఏర్పాటు చేసిన జల్లెడలు తుప్పుపట్టాయి. కొన్నింటికి కింది భాగం దెబ్బతిని వేలాడుతున్నాయి. విక్రయ కేంద్రంలో ఉన్న ట్యూబ్‌లైట్లు తలకిందులుగా వేలాడుతున్నాయి. గోరకు ఏర్పాటు చేసిన విద్యుత్తు వైర్ పైకులు ఊడిపోయి కిందకు వేలాడుతు

విరిగిన పంకాలు... వేలాడుతున్న ట్యూబ్‌లైట్లు

పట్టుగూళ్లు అమ్మడానికి వస్తే రైతులకు ఇక్కట్లే

న్నాయి. పైకప్పు పగిలిపోయి వర్షాకాలంలో ఉరుస్తోంది. రైతులు తెచ్చిన గూళ్లు తడిసిపోతున్నాయి. ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మైళ్ల దూరం నుంచి పట్టుగూళ్లను విక్రయ కేంద్రానికి తీసుకొచ్చిన రైతు కాసేపు చల్లటి గాలికి సేదతీరుదామనుకుంటే ప్రాణపు పనిచేయడం లేదు. మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇక ఆవరణలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. అధికారులు, సిబ్బంది రోజూ కార్యాలయానికి వచ్చి వెళుతున్నా, కనీసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్న ధ్యాస వారిలో లేదు. పరిసరాలు చెత్తాచెదారంతో నిండిపోయాయి.

పన్ను వసూలు చేస్తున్నా సౌకర్యాలు శూన్యం

పట్టుగూళ్ల విక్రయ కేంద్రానికి జిల్లా నుంచే కాకుండా వైఎస్ఆర్, శ్రీసత్యసాయి జిల్లాల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి కూడా రైతులు పట్టుగూళ్ల తీసుకువస్తారు. గూళ్లను విక్రయిస్తే రెండు శాతం కమీషన్‌ను రైతులు, రీలర్ల వద్ద నుంచి వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేస్తున్న డబ్బు ప్రభుత్వ ఖాజానాకు జమ అవుతోంది. అయితే రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడం లేదు. పట్టుగూళ్ల విక్రయకేంద్రంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అయితేగ్ర వైకాప పాలనలో ప్రభుత్వం ఏనాడు రైతు సంక్షేమానికి ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదు. కొత్తగా అధికారులోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పట్టుగూళ్ల విక్రయ కేంద్రంలో సౌకర్యాల కల్పనకు, నిర్వహణకు తగిన నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. విక్రయ కేంద్రంలో పరిస్థితిని పట్టుగూళ్ల విక్రయ కేంద్రం అధికారి లక్ష్మీ దృష్టికి తీసుకెళ్గగా నిర్వహణకు నిధులు రావడం లేదని తెలిపారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు చెప్పారు.

చెత్త నుంచి సంపద సృష్టించాలి

అట్లూరులో సంపద తయారీ కేంద్రం వద్ద కలెక్టరు శివశంకర్, మండలాధికారులు

అట్లూరు, న్యూస్‌టుడే : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల ద్వారా వచ్చే ఎరువులతో నాణ్యమైన కూరగాయలు పండించొచ్చని, చెత్తలోని నీటి సీపేజీలతో వచ్చే ఆదాయంతో హరిత కార్మికులకు ఆదాయం వచ్చేలా చూడాలని కలెక్టరు శివశంకర్ సూచించారు. బుధవారం అట్లూరులోని మండల కార్యాలయంతో పాటు పోలీస్‌స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. మూడు నెలల్లో చెత్తతో సంపద సృష్టి కేంద్రాల ద్వారా ఆదాయ వనరులు ఉండేలా పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది సిబ్బంది బాగస్వామ్యులవ్వాలని సూచించారు. అట్లూరులో రెగ్యులర్ తహసీల్దారు ఏర్పాటుకు జీసీతో చర్చిస్తామన్నారు. ప్రీఫాల్ట్ భూములకు సంబంధించి సమగ్రంగా దస్త్రాలు సిద్ధం చేయాలని బాధ్య తహసీల్దారు శివశంకరన్‌ను ఆదేశించారు. పీహెచ్‌సీ సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించాలని, ప్రసవాల సంఖ్య పెంచాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలు, ఇసుక రవాణా ప్రతి సచివాలయంలో గోదరజాలాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాతమ్మ, ఎంతవో విలియం రాజు, ఎస్సై రామకృష్ణ, మండలాధికారులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రాంతాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్సీ హర్షవర్ధన్‌రాజు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే : ఎర్రగుంట్ల పోలీసుస్టేషన్‌ను ఎస్సీ హర్షవర్ధన్‌రాజు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా స్టేషన్‌లోని రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఎర్రగుంట్ల నీలి నరేష్‌బాబు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగే వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. జిల్లాలో 270 ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం తాగుతున్నట్లు గుర్తించామన్నారు. వాటిలో 220 ప్రాంతాలను శుభ్రం చేయించామన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడంతోనే గొడవలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. వాటిపై ఎక్కువ దృష్టి సారించడంతో జిల్లాలో అలాంటి కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. పిర్యాదులపై సత్వరం రీతిలో విచారణ జరిపి సకాలంలో వాటిని పరిష్కరించాలని సూచించారు. మట్కా, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై బైండోవర్ కేసులతో పాటుగా పీడీ యాక్టు నమోదు చేసేందుకు ప్రతిపాదనలు పంపించామన్నారు. ప్రతి రోజూ గ్రామాలకు వెళ్లి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

డీసీసీ అధ్యక్షురాలిగా విజయజ్యోతి ప్రమాణస్వీకారం

విజయజ్యోతితో ప్రమాణస్వీకారం చేయిస్తున్న తులసిరెడ్డి. పక్కన కాంగ్రెస్ నాయకులు

కడప (గ్రామీణ), న్యూస్‌టుడే: రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని పీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం డీసీసీ అధ్యక్షురాలిగా విజయజ్యోతితో ఆయన ప్రమాణం చేయించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ వచ్చే ఏడాది ఫిబ్రవరి, మార్చిల్లో జరిగే స్థానిక ఎన్నికల నాటికి పార్టీని శ్రేణిస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయాలని సూచించారు. ప్రస్తుతం రాష్ట్రం పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయిందని, ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చలేకపోతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా 15 ఏళ్ల అనుభవం ఉన్న వ్యక్తికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియకుండానే హామీలు ఇచ్చారా అని ప్రశ్నించారు. గత సీఎం జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి మాట్లాడుతూ రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిగా, షర్మిలను ముఖ్యమంత్రిగా చేయడానికి అందరూ కృషి చేయాలన్నారు. పార్టీ శ్రేణులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు సత్కరించారు. డీసీసీ మాజీ అధ్యక్షుడు శ్రీరాములు, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు భాస్కర్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు అలీఖాన్, అల్లాబకాష్, కడప నగర అధ్యక్షుడు అఫ్జల్‌ఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సుమంత్, నాయకులు సత్తార్, సలావుద్దీన్, ప్రధానమంత్రీరెడ్డి, పుల్లయ్య, శ్యామలరెడ్డి, సుజాత, చంద్రశేఖరరెడ్డి, ఆప్ నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ దరఖాస్తుకు గడువు పెంపు

కడప విద్య, న్యూస్‌టుడే : నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 24వ తేదీ వరకూ గడువు పొడిగించారని డీఈవో మద్రెడ్డి ఆనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. www.bse.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలని సూచించారు. అనంతరం ప్రింటెడ్ దరఖాస్తులతో, ఎస్ఎల్ కలెక్ట్ చేసేందుకు ఈ నెల 27 లోగా డీఈవో కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. డిసెంబరు 8న పరీక్ష జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతూ కుటుంబ సంవత్సరాదాయం రూ.3.50 లక్షల్లోపు ఉన్న విద్యార్థులు దరూ ఈ పరీక్ష రాయడానికి అర్హులని చెప్పారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ఉద్యమం

మాట్లాడుతున్న ఆర్టీసీ ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి. పక్కన నాయకులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24, 25 తేదీల్లో ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం ఎదుట రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నట్లు ఎన్ఎంయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. కార్యకులు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కడప సింహపురి కాలనీలోని ఎన్ఎంయూ కార్యాలయంలో బుధవారం జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అన్ని డిపోల్లో రాత్రి అలవెన్స్‌ల ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న కడప, మైదుకూరు, బద్వేలు డిపోలకు సంబంధించిన మ్యూజిక్ చార్టులు వేయాలని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగానికి, అక్రమ రిజర్వులేట్ చేసి ఉద్యోగులను వేధిస్తున్న డిపో మేనేజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు నాగముని, సుధాకర్, నారాయణ, దాసు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

తహసీల్దారును దూషించిన వ్యక్తిపై కేసు

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటం తహసీల్దారు మురాపవేతతో దురుసుగా ప్రవర్తించిన వ్యక్తిపై బుధవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. మాచుపల్లెలోని సర్వే సంఖ్య 100లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురైందని చర్యలు తీసుకోవాలంటూ ఆ గ్రామానికి చెందిన వెంకటసుబ్బారెడ్డి ఇటీవల జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. భూపరిశీలన కోసం బుధవారం తహసీల్దారు మురాపవేతి, సర్వేయర్ సుబ్బయ్య సిబ్బందితో కలిసి మాచుపల్లె వెళ్లారు. మరోకసారి పరిశీలిస్తామని చెప్పడంతో వెంకటసుబ్బారెడ్డి ఆగ్రహంతో తహసీల్దారును పరుష పదజాలంతో దూషించారు. తహసీల్దారు ఫిర్యాదు మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఉపకారవేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

కమలాపురం, న్యూస్‌టుడే: జిల్లాలోని టీడీ కార్మికులు తమ పిల్లల ఉపకారవేతనాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కమలాపురం టీడీ కార్మిక సంక్షేమ ఆసుపత్రి వైద్యాధికారి రమేష్ బుధవారం తెలిపారు. 1 నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోపు, ఇంటర్, డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులు ఈ నెల 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కూటమి ప్రభుత్వానిది ప్రజారంజకపాలన


మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ప్రజాసంక్షేమమే లక్ష్యంగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దిగ్విజయంగా వందరోజులు పూర్తి చేసుకుని, ప్రజారంజక పాలన చేస్తోందని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కడపలో బుధవారం గాయత్రి టవర్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైకాప ప్రభుత్వం ప్రజలకు అబద్ధపు హామీలిచ్చి మోసం చేసిందని, అందుకే 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేసిందని చెప్పారు. పింఛను పెంచడంతో పాటు, రెండు నెలల బకాయిలను కూడా ఇచ్చారని, అన్నక్యాంటీన్లు మళ్లీ ప్రారంభించారని తెలిపారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశారన్నారు. అంతేగాకుండా జిల్లాలోని గండికోటలో గతంలో లేని వెలుగు 26 టీఎంసీల నీటిని నిల్వ చేశామని, దాంతోపాటు పైడేపాలెం, చిత్రావతి, బ్రహ్మంసాగర్, వెలిగల్లు తదితర ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయని చెప్పారు. చంద్రబాబు కృషితోనే కొప్పర్తి పారిశ్రామిక వాడలో పరిశ్రమల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. రూ.12,500 కోట్ల నిధులను పోలవరం ప్రాజెక్టుకు ఇచ్చిందని, దీంతో భవిష్యత్తులో రాయలసీమలోని అన్ని జిల్లాలకు నీరు పుష్కలంగా లభిస్తుందన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై దాడులు

సిద్దవటం, న్యూస్‌టుడే : ఉచిత ఇసుక ముసుగులో అక్రమ రవాణా నిర్వహిస్తున్న వారిని సిద్దవటం పోలీసులు ఆకస్మిక దాడులు చేసి పట్టుకున్నారు. సిద్దవటం మండలం జ్యోతిలో ప్రభుత్వం ఉచిత ఇసుక రవాణా కేంద్రం ఏర్పాటు చేసింది. గొల్లపల్లె గ్రామానికి చెందిన కొండబోటి సింహం అనే వ్యక్తి బుధవారం తెల్లవారుజామున నందర్లాపల్లి నుంచి లారీలు తీసుకొచ్చి జ్యోతి గ్రామంలోని పెన్నా నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేపట్టారు. దీనిపై సమాచారంతో తాము ఆకస్మిక దాడులు చేసి, ఇసుక లోడు చేస్తున్న రెండు హిటాచీ యంత్రాలు, మూడు లారీలను స్వాధీనం చేసుకున్నామని ఎస్సై చిరంజీవి తెలిపారు. కొండబోటి సింహంతో పాటు ఎని మిది మందిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

పరిశుభ్రత పాటించండి... మొక్కలు పెంచండి

మాట్లాడుతున్న డీఈవో ప్రభాకర్‌రెడ్డి

సిద్దవటం, న్యూస్‌టుడే: మండలం టక్కోలులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంపై డీఈవో ప్రభాకర్‌రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు రెండో తేదీ వరకు స్వచ్ఛతా కార్యక్రమాలు కొనసాగిస్తూనాయన్నారు. అందరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించడంతో పాటు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఉమామహేశ్వరుడు, స్వచ్ఛతా కార్యక్రమం ప్రత్యేక అధికారి మానస, కార్యదర్శులు శివయ్య, సుందర్‌రెడ్డి, తెదేపా నాయకులు నాగమునిరెడ్డి, చిన్నపురెడ్డి పాల్గొన్నారు.

LIC HFL — ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
LIC HOUSING FINANCE LTD
సాయిబాలయోగి, శ్రీ వెంకటరమణ కాంప్లెక్స్ యొక్క ఫస్ట్ ఫ్లోర్, హౌస్‌నెం.238 & 239, ఎపి హౌసింగ్ బోర్డ్, రాజీవ్‌పార్క్ రోడ్డు, కడప-516001. ఫోన్: 08562-255434

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న డి.పి.సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెర్స్ట్ చట్టం, 2002 సంవత్సరం సెక్షన్‌లు 13(12) రతో కలిపి చదవబడే రూలు 8 సబ్‌రూల్ (5) మరియు 9(1) సబ్‌రూల్ (5) క్రింద కలుపబడిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(ల) చెల్లించవలసిన బాకాయి మొత్తమును దిగువ పేర్కొనబడినవిధంగా కలుపుకొని డిపాజిట్ నోటీసు జారీచేయడమనగా తెలియజేయడమైనది. అయినప్పటికీ పై నోటీసులు నందు పేర్కొనబడిన బాకాయి మొత్తమును ఈ క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(ల) చెల్లించవలసి వుండునని మరియు ఈ దిగువ పేర్కొనబడిన సంతకందారుడు, ఈ దిగువ పేర్కొన్న ఆస్తులను సరఫరా పై పట్టాయొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14లో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికమైనా స్వాధీనము చేసికొనియున్నారు.

వ. నెం.	లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావుత్తు (మొత్తం ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావుత్తు బదిలీ చేయవలసిన)
1	7119000004144 శ్రీ పుతిమ జేమ్స్ (ఋణగ్రహీత) కడప ఏరియా ఆఫీస్ సంప్రదింపవలసిన నెం: 7702819174	సెక్యూరిటీ వివరములు: 30.12.2019 తేదీనాడు విక్రయ దస్తావేజు నెం. 10310/2019 ప్రకారము ఆస్తి. కడప అర్బన్ సబ్ రిజిస్ట్రార్ జిల్లా, కడప మునిసిపల్ అర్బన్‌పరిధి, పుట్టంరాజు రెసిడెన్సీ గ్రామము, రిమార్క్ ధర్మవరం, సర్వే నెం.139/3, సర్వే-డివిజన్ సర్వే నెం.132/3B (కడప రెవెన్యూ డివిజనల్ అధికారి ద్వారా 01.03.2014 తేదీనాటి జ్ఞప్తి నెంబర్.ఎ నెంబర్. D.Dis.E.3/7/2014 ప్రకారము) నందు మొత్తం ఎ. 7.46 సెంట్లలో 3 ఎకరాల 18 సెంట్లు లేదా 1.290 హెక్టార్లు లేదా 15391.2 చ.గజాల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీని కొలతలు: తూర్పు: సర్వే నెం. 133 లోని ఆస్తి; దక్షిణం: సర్వే నెం. 134	రూ. 36,45,000/-	రూ. 3,64,500/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: AXIS BANK CENTRALIZED COLLECTION HUB Account Number: HFLESEVWK004144, IFSC CODE: UTIB0CCCH274, Property Id: SEVWK004144
			బిడ్ పెంపుదల మెత్తం రూ.10,000/-		

లోని రాస్తా: పడమర: శ్రీ జి.వెంకటలక్ష్మమ్మకు చెందిన పశ్చిమలుబోలి మినిలిక పోర్టన్; ఉత్తరం: రిమ్స్ రోడ్. షెడ్యూలు-బి: కడప జిల్లా, కడప నగర్ జిల్లా, కడప సిటీ, పుట్టంరాజు రెసిడెన్సీ గ్రామము, సైట్ పేర్కొన్న షెడ్యూలు-ఎ లో ఆస్తి మొత్తంలోని "కామర్షియల్ కాంప్లెక్స్" ప్రతిపాదిత కాంప్లెక్స్ ఎ బ్లాక్, మొదటి అంతస్తులో 1350 చ.అ.లు (కామన్ ఏరియా కలుపుకొని